గ్రెగ్ మైక్రోస్కోప్

మిల్లెసెంట్ ఎస్. సెల్సామ్

చిత్రాలు: ఆర్నాల్డ్ లోబెల్



గ్రెగ్ మైక్రోస్కోప్

మిల్లెసెంట్ ఎస్. సెల్సామ్

చిత్రాలు: ఆర్నాల్డ్ లోబెల్





గ్రెగ్ గాడి మైక్రోస్కోప్



గ్రెగ్‌కు మైక్రోస్కోప్ కావాలనిపించింది.

"నాన్నా," అతను అన్నాడు,

దయచేసి నాకు ఒక మైక్రోస్కోప్ కొనివ్వండి.

“మైక్రోస్కోపా?” దేనికోసం?" అని అతని తండ్రి

అడిగాడు.

దాని తో నేను చిన్న చిన్న వస్తువులు

చూడగలను," అన్నాడు గ్రెగ్.

“నువ్వు మైక్రోస్కోప్ లేకుండా చిన్న

వస్తువులును చూడలేవా?”








"ఈ ప్రదేశము చూడు
అది చాలా చిన్నది.
ఈ చీమను చూడు.
అది చాలా చిన్నది.
నువ్వు ఏమి చూస్తావు?"



"సరే," అన్నాడు గ్రెగ్.
"బిల్లీ దగ్గర మైక్రోస్కోప్ ఉంది."
"అది ఒక పెట్టెలో వచ్చింది
కొన్ని గాజు స్లైడ్‌లతో."
"అతను సాలీడు పాదం మీద
వెంట్రుకలు చూడగలడు,
పక్షి ఈకలోని చిన్న కొక్కేలను కూడా
చూడగలడు ."
అవి చాలా చిన్నవి.
కానీ అవి పెద్దవిగా కనిపిస్తాయి
మైక్రోస్కోప్   కింద.
నేను కూడా ఆ చిన్న చిన్న వస్తువులు
చూడాలనుకుంటున్నాను.



“నువ్వు బిల్లీ మైక్రోస్కోప్
ద్వార చూడలేవా?”

గ్రెగ్ తండ్రి అడిగాడు.

“అతను దాన్ని వాడుతున్నాడు.”

"నాకు నా సొంత మైక్రోస్కోప్
కావాలి," అన్నాడు గ్రెగ్.

“నేను దాని గురించి ఆలోచించాల్సి ఉంటుంది”,
అతని తండ్రి అన్నాడు.

“మైక్రోస్కోపులు కి చాలా డబ్బు
ఖర్చవుతుంది.”

“అవునా!," అన్నాడు గ్రెగ్.

“బిల్లీ తండ్రి///?// ఎక్కువ చెల్లించలేదే.”

“అయితే నేను ఆయనతో మాట్లాడతాను.”

గ్రెగ్ తండ్రి ?/////అన్నారు.

గ్రెగ్ తండ్రి బిల్లీ తండ్రితో మాట్లాడారు.

అప్పుడు ఆయినా మైక్రోస్కోప్ కోసం
షాపింగ్ చేయడం మొదలుపెట్టాడు.

అతను బొమ్మల దుకాణాలకు వెళ్ళాడు.

అతను పెద్ద దుకాణాల కీ వెళ్లాడు.

అక్కడ వాడిన మైక్రోస్కపులు అమ్మే విభాగాని కి
వెళ్లాడు.

గ్రేగ్ తండ్రీ ఒక పెద్ద పెట్టె తో ఇంటికి తిరిగి వచ్చాడు.

"గ్రెగ్" అని అతను పిలిచాడు.


గ్రెగ్ పరుగెత్తుకుంటూ వచ్చాడు. ద్రిష్టి? ఆ పెట్టె మీద
పడింది.

"ఆ పెట్టెలో ఏముంది నాన్నా?" అని అతను అడిగాడు.

"దాన్ని తెరిచి చూడు," అని అతని తండ్రి అన్నాడు.

గ్రెగ్ పెట్టెను తెరిచాడు.

“భలే, భలె!” అన్నాడు అతను. “ఏమి, మైక్రోస్కోప్ రా
బాబూ!”





"మీరు చాలా చెల్లించారా?" అని గ్రెగ్ అడిగాడు.

"మరీ ఎక్కువగా కాదు లే "అని అన్నాడు

గ్రెగ్ తండ్రి?

కిటికీ ముందున్న బల్ల మీద మైక్రోస్కోప్ నీ పెట్టాడు. "దాని గురించి పరిశీలించు," అని అతను అన్నాడు.

గ్రెగ్ కూర్చున్నాడు.

అతను దానిని పార్శీలించటం మొదలు పెట్టాడు.



“నాకు ఏమీ కనిపించడం లేదు.

అంతా చీకటిగా ఉంది," అని అతను అన్నాడు.

“కింద ఉన్న అద్దాన్నిఅది కాంతిని పట్టుకునే వరకు కదిలించు” అని తన తండ్రి అన్నాడు.

గ్రెగ్ అద్దాన్ని కదిలించాడు.

"ఇప్పుడు నాకు కనిపిస్తోంది," అని అతను అన్నాడు.

"సరే," అని అతని తండ్రి అన్నాడు.

“చిన్న చిన్న వస్తువులుగమనించు”.

గ్రెగ్ కదలకుండా కూర్చున్నాడు.

మీరు కొన్ని స్లైడ్‌లు నేను చూడటానికా కొనలేదా?

లేదు గ్రెగ్," అని అతని తండ్రి అన్నాడు.

ని స్వంత చిన్న వస్తువులు కోసం వెతుకు.

"నేను ఏమి చూడాలి?" అని గ్రెగ్ అడిగాడు.

“అతి చిన్నది ఏమి ఉండవచ?”

అతను వంటగదిలోకి పరిగెత్తాడు.





"అమ్మా,"అన్నాడు, "దయచేసి నాకు ఇవ్వువు మైక్రోస్కోప్ లో చూడటానికి కొన్ని చిన్నవస్తువులు.”

అతని తల్లి ఉప్పు డబ్బాను పట్టుకుని ఉంది.


"కొంచెం ఉప్పు వేసి చూడు," అంది ఆమె.

“గ్రెగ్ వెనక్కి పరిగెత్తి ఒక గాజు స్లైడ్‌ను తీసుకువచ్చాడు.”

అతను దాని మీద కొంచెం ఉప్పు చల్లాడు.

అప్పుడు అతను మైక్రోస్కోప్ వద్దకు వెళ్ళాడు.

అతను స్లైడ్‌ను పెట్టాడు.



"ఆగు," అని గ్రెగ్/// తండ్రి ///పిలిచాడు.


దాన్ని ఎలా ఉపయోగించాలో నేను నీకు చూపిస్తాను.

అతను గ్రెగ్‌కు చూపించాడు

చక్రాల////??ను ఎలా కదిలించాలో అతను ఉప్పును చూడగలిగే వరకు.

“ఉప్పు పెద్ద పెద్ద దిమ్మల్లా కనిపిస్తోంది” అన్నాడు గ్రెగ్.

"సరే," అన్నాడు అతని తండ్రి.



“అది నిజంగా ఉన్నదానికంటే ఉప్పు 100 రెట్లు పెద్దదిగా కనిపిస్తుంది.”

వంద రెట్లు పెద్దదా!" అన్నాడు గ్రెగ్///?/



గ్రెగ్ తల్లి లోపలికి వచ్చింది.

"నాకు ఆ ఉప్పు చూపించు," అంది ఆమె.

ఆమె మైక్రోస్కోప్ ద్వారా చూసింది.

"అయ్యో!" అంది ఆమె.

“ఉప్పు రాళ్లలా కనిపిస్తోంది.

వంటగదిలోకి రా, గ్రెగ్.”

“మరిన్ని చిన్న విషయాల కోసం వెతుకుదాం."

గ్రెగ్ వెంటనే వెళ్ళలేదు.

అతను ఉప్పు వైపే చూస్తూ ఉండిపోయాడు.



"కొంచెం నీళ్ళు కలుపు," అని అతని తండ్రి అన్నారు.

గ్రెగ్ కొంత నీరు తెచ్చుకొని

ఉప్పు మీద ఒక చుక్క వేసాడు.

అప్పుడు అతను మైక్రోస్కోప్‌లోకి చూశాడు.

"నాన్నా," అని అతను అరిచాడు.

“ఉప్పు మారుతోంది

మరింత చిన్నదిగా.

అది మాయం అవుతోంది

అది మాయం అవుతోంది

అది అదృశ్యం అయ్యింది.”





"నా ఉప్పు అదృశ్యం
అయ్యిపోయింది!".
"అది ఎక్కడికి పోయింది?"
"అది నీటిలోకి వెళ్లింది",
అతని తండ్రి అన్నాడు.
"స్లైడ్‌ను ఎండలో పెట్టు"
"ఆరనివ్వు."

గ్రెగ్ స్లైడ్‌ను ఎండలో పెట్టాడు.
తర్వాత అతను మరో స్లైడ్ తీసుకొని
వంటగది లోపలికి వెళ్లాడు.
"కొంచెం చక్కెర వేసి చూద్దాం,"
అతను తన తల్లితో అన్నాడు.
గ్రెగ్ తల్లి అతనికి కొంచెం చక్కెర ఇచ్చింది.
గ్రెగ్ దానిని స్లైడ్‌పై పెట్టాడు.



అప్పుడు అతను దాన్ని మైక్రోస్కోప్ ద్వారా
చూడటానికి తిరిగి వెళ్ళాడు.

పంచదార కూడా దిమ్మల లాగే కనిపిస్తుంది.

కానీ ఈ దిమ్మలు అన్ని సమానంగా లేవు

"ఉప్పు దిమ్మల లాగా," అని అతను అన్నాడు.


కొంచెం నీళ్ళు కలపమని అతని తండ్రి అన్నారు.

"లేదు, నేను కల్పను" అన్నాడు గ్రెగ్. "నేను ఉప్పు పోగొట్టుకున్నాను."

నేను చక్కెరను కూడా కోల్పోతాను.

మీ ఉప్పు స్లయిడ్ పొడిగా ఉందో లేదో చూడు.

అతని తండ్రి అన్నాడు.



గ్రెగ్ చూశాడు.

"నాన్నా," అతను అన్నాడు.

“నీటి నుండి ఉప్పు బయటకు వచ్చింది.

అది మళ్ళీ స్లయిడ్ మీద కనిపిస్తుంది.

కానీ అది భిన్నంగా కనిపిస్తుంది.

మీకు మంచి స్ఫటికాలు లభిస్తాయి

అవి నీటిలో ఏర్పడతాయి.


అతని తండ్రి అన్నాడు.


"స్ఫటికాలా?" అన్నాడు గ్రెగ్.

అవి ఏమిటి?

"వాటిని చూసి తెలుసుకోండి,"

అతని తండ్రి అన్నాడు.





గ్రెగ్ ఆ స్లైడ్‌ను మైక్రోస్కోప్‌పై పెట్టాడు.

"ఓహ్," అన్నాడు అతను.

“ఉప్పు ఇప్పుడు గాజు దిమ్మెల్లాగా కనిపిస్తోంది”.

“నన్ను చూడని," అని అతని తండ్రి అన్నాడు.

“అమ్మను కూడా పిలువు .” గ్రెగ్ తన తల్లిని తీసుకురావడానికి వెళ్ళాడు.

అతని తల్లి కూడా చూసింది

మైక్రోస్కోప్ ద్వారా.

"దాదాపు వజ్రాలు లాగే

ఆమె అంది.

"అవును, నిజమే," అని గ్రెగ్

తండ్రి అన్నాడు.

“చక్కెర మరియు ఉప్పు యొక్క ప్రతి చిన్న స్ఫటికం


పదునైన మూలలు ఉన్నాయి

వజ్రాల లాగే.”

అన్ని స్ఫటికాలకు పదునైన మూలలు ఉంటాయా?

గ్రెగ్ అడిగాడు.

"అవును," అని అతని తండ్రి అన్నాడు.



“కొన్ని మంచి చక్కెర స్ఫటికాలను చూద్దాం,”గ్రెగ్ అన్నాడు.

అతను చక్కెర మీద కొంచెం నీళ్ళు పోశాడు.

అతడు మైక్రోస్కోప్ ద్వారా చూశాడు.

ప్రతి చిన్న బ్లాక్

మరింత చిన్నదిగా అవుతూ పోయింది.

“అవి మాయం అవుతున్నాయి, మాయం అవుతున్నాయి మాయం అయ్యిపోయాయి" అని గ్రెగ్ అన్నాడు.

అతను స్లైడ్‌ను ఎండలో పెట్టాడు.

అది పొడిగా ఉన్నప్పుడు అతను దానిని చూశాడు.

ఆ చక్కెర నమూనా గాజు పువ్వుల్లా కనిపించింది.

"ఎంత అందమైన స్ఫటికాలు," అన్నాడు గ్రెగ్.

“ఇప్పుడు మిరియాల గురించి చూద్దాం.”

అతను ఒక స్లైడ్‌పై కొంచెం మిరియాల పొడి చల్లి చూసాడు.

"ఇక్కడ స్ఫటికాలు లేవు," అని అతను అన్నాడు.

మిరియాలు ధూళి ల కనిపిస్తున్నాయి.





మరుసటి రోజు సెలవు దినం.

గ్రెగ్ స్నేహితుడు బిల్లీ తలుపు దగ్గరకు వచ్చాడు.

“వచ్చి నా కొత్త మైక్రోస్కోప్ చూడూ.”

గ్రెగ్ అన్నాడు.

"ఇది మంచిది," అని బిల్లీ అన్నాడు.

“నాకు కొన్ని స్లయిడ్‌లు చూపించండి.”

"నేను సొంతంగా తయారు చేసుకున్నాను," అని గ్రెగ్ అన్నాడు.

అతను బిల్లీకి చూపించాడు

ఉప్పు మరియు చక్కెర స్లైడ్‌లు.

బిల్లీ చూశాడు.

"అవి స్ఫటికాలు," అని గ్రెగ్ అన్నాడు.

చక్కెర మరియు ఉప్పు యొక్క ప్రతి చిన్న స్ఫటికం

వజ్రాల్లా పదునైన మూలలు ఉన్నాయి.

ప్రతిదీ స్ఫటికాలతో తయారైందా?

బిల్లీ అడిగాడు.

"కాదు," అన్నాడు గ్రెగ్. "మిరియాలను చూడు."

బిల్లీ మిరియాలు వైపు చూశాడు.

"మనం మరిన్ని వస్తువులు చూద్దాం,"
అని బిల్లీ అన్నాడు.

"మరి పిండి సంగతేంటి?

నువ్వు పిండిని చూశావా?

మరి వెన్న సంగతేంటి? పాలు
కూడానా?"

"ఒక సారికి ఒక పని," అని గ్రెగ్
అన్నాడు.

అతను కొంచెం పిండి తీసుకున్నాడు,

దానిని ఒక స్లైడ్ మీద పెట్టాడు


"ఒక చుక్క నీళ్ళు కలపు," అని బిల్లీ
అన్నాడు.

"పిండి నీటిలోకి కలిసి పోతుందా?"

గ్రెగ్ అడిగాడు.

"నాకు తెలియదు," అన్నాడు బిల్లీ.

గ్రెగ్ పిండి మీద నీళ్ళువేసాడు.





అతడు మైక్రోస్కోప్ ద్వారా చూశాడు.

“లేదు," అన్నాడు.

“పిండి అక్కడే ఉంది.మీ దగ్గర గాజు మూత లేదా?”

బిల్లీ అడిగాడు.

గాజు మూత పెట్టండి.

"ఎందుకు?" అని గ్రెగ్ అడిగాడు.

"నీకు ఇంకా బాగా కనిపిస్తుంది," అని బిల్లీ అన్నాడు.



గ్రెగ్ కవర్ గ్లాస్ పెట్ట సాగాడు.


బిల్లీ దాని మీద దృష్టి పెట్టాడు.

"దాన్ని అలా బోర్లించకు," అని అతను అన్నాడు.

"ఎందుకు వొద్దు ?" అని గ్రెగ్ అడిగాడు.

“మీకు చాలా గాలి బుడగలు వస్తాయి,” అన్నాడు బిల్లీ.

“మంచిది! నేను చూడాలనుకుంటున్నాను ఎలా కనిపిస్తాయో," అన్నాడు గ్రెగ్.



"ఓహ్, నువ్వే చూస్తావులే," అన్నాడు బిల్లీ.

“గాజు మూత ని దానిపై బోర్లించు”

గ్రెగ్ సరిగ్గా అదే చేశాడు.

అప్పుడు అతను ఆ స్లైడ్‌ను చూశాడు.

ఆ పెద్ద నల్లటి వృత్తాలు ఏమిటి?

గ్రెగ్ అడిగాడు.

"గాలి బుడగలు," అన్నాడు బిల్లీ.

"నాకు అవి నచ్చాయి!" అన్నాడు గ్రెగ్.

పిండి ఎక్కడ ఉంది?

"చూద్దాం," అన్నాడు బిల్లీ.

“ఆ చిన్నగా స్పష్టంగా కనిపించేవే

పిండి అయి ఉండాలి.”



సరిగ్గా అప్పుడే గ్రెగ్ వాళ్ళ అమ్మ లోపలికి వచ్చింది.

"పిండి?" అని ఆమె అడిగింది.

“అది ఎలా కనిపిస్తుందో నేను చూస్తాను.”

“నాకు నల్లటి చక్రాలు కనిపిస్తున్నాయి.”

"అవి గాలి బుడగలు," అని గ్రెగ్ అన్నాడు.



“వాటి మధ్య చూడు అమ్మా.”

“నీకు కొన్ని చిన్నగా, స్పష్టంగా కనిపిస్తాయి.”

“అదే పిండి.”

"గ్రెగ్," అని అతని తల్లి అంది.

“నీకు చాలా తెలుసు రా.”

"ఓహ్, అంతగా ఏమీ లేదు," అన్నాడు గ్రెగ్.

అతను బిల్లీ వైపు చూశాడు.

గ్రెగ్ తల్లి కుట్టడానికి కూర్చుంది.

గ్రెగ్ ఇంకా బిల్లీ చూస్తూనే ఉన్నారు.

వివిధ వసువులు.. వారు పెన్నను చూశారు.

వారు పాలను చూశారు.

వారు ధూళిని చూశారు.

ప్రతి నిమిషం గ్రెగ్ తల్లి

అబ్బాయిలు చెప్పడం విన్నది: “ఓహ్, ఇది చూడు.”

“భలే, భలే ఇది చూడు.”

అప్పుడు వాళ్ళు ఆమె దగ్గర నిలబడి ఉన్నారు.

“మేము మీ దారంను చూడవచ్చా?”


ఇద్దరు అడిగారు.



"తప్పకుండా," అంది ఆమె.


“ఇదిగో ఒక పత్తి దారం ముక్క.”

గ్రెగ్ ఆ దారాన్ని తీసుకున్నాడు.



అతను ఒక స్లైడ్ తయ్యారు చేసి
దానిని చూశాడు.
"ఇప్పటివరకు చూసిన వాటిలో ఇదే
ఉత్తమమైనది," అని అతను అన్నాడు.

“ఇది చూడు బిల్లీ.”
“చూడు, అమ్మా.”
గ్రెగ్ తల్లి చూసింది.
బిల్లీ చూశాడు.
పత్తి దారం నిజంగా
అనేక దారాలు ఒకదానితో ఒకటి
పెనవేసుకున్నాయి.
"ఇది అద్భుతం," అని గ్రెగ్ తల్లి అంది.
“నా ఉన్నిని కూడా కొంచెం చూడండి.”
గ్రెగ్ ఒక ఉన్ని ముక్కను ఉంచాడు
మైక్రోస్కోప్ కింద.
ప్రతి ఉన్ని దారం నిజంగా
అనేక దారాలు ఒకదానితో ఒకటి
పెనవేసుకున్నాయి.





“అయితే చూడు బిల్లీ," అన్నాడు గ్రెగ్.

“ఉన్ని దారాలలో ఒకదాన్నిచూడు.”

“దాని నిండా పొలుసులు ఉన్నాయి,

చేప పొలుసుల వలె.”

బిల్లీ చూశాడు.

"హ్మ్," అన్నాడు అతను.

బహుశా జుట్టు కూడా అంతా అలానే ఉంటుందేమో.

"జుట్టా," అని గ్రెగ్ అరిచాడు.

ఉన్నికి జుట్టుకి ఏమి సంబంధం?

"ఆలోచించు," అన్నాడు బిల్లీ.

“ఉన్ని ఎక్కడి నుండి వస్తుంది?”

గ్రెగ్ మదిలో అనుకున్నాడు.

"గొర్రెల నుండి," అని అతను ఉత్సాహంతో అరిచాడు.

“నాకు అర్థమైంది. ఉన్ని అంటే గొర్రెలవెంట్రుకలు.”

,“అది విషయం, పట్టేసావు” అన్నాడు బిల్లీ.

సోమవారం గ్రెగ్

బడి నుంచి ఇంటికి వచ్చాడు.

అతనికి ఒక ఆలోచన వచ్చింది.

“నేను ఇతర వెంట్రుకలను చూడబోతున్నాను.”

అని తన తల్లితో అన్నాడు.

అతను తన తల నుండి ఒక వెంట్రుకను పీకాడు.

“ఇప్పుడు ఇది ఎలా కనిపిస్తుందో చూస్తాను” అన్నాడు గ్రెగ్.



అతను ఒక స్లైడ్ తయారు చేశాడు.

అతను తన జుట్టును చూసుకున్నాడు.

“ఇది ఉన్నిలా కనిపిస్తుందా?” గ్రెగ్ తల్లి అడిగింది.

గ్రెగ్ తన తల్లి వైపు చూశాడు.



“కానీ నేను గొర్రెను కాదు కదా," అని అతను అన్నాడు.

“కానీ నా జుట్టులో పొలుసులు ఉన్నాయి.”

"గ్రెగ్," అని అతని తల్లి అంది.

“కుక్క వెంట్రుకలు చూడాలని వుంది రా.”

"అమ్మా," అన్నాడు గ్రెగ్.

“నువ్వు కూడా దాదాపు నా అంతగానే విస్మయానికి లోను అవ్వుతావు”.

“నాకు ఇప్పుడు కుక్క ఎక్కడ దొరుకుతుంది?



సరిగ్గా అప్పుడే డోర్‌బెల్ మోగింది.

గ్రెగ్ తలుపు దగ్గరకు వెళ్ళాడు.

"నేను లోపలికి రావచ్చా?" అని మేరీ అత్త అడిగింది.

గ్రెగ్ ఆమె కుక్క వైపు చూశాడు.

“తప్పకుండా,అత్తమ్మా, లోపలికిరా, దయచేసి” అన్నాడు,గ్రేగ్.

“ఓ,నమస్తే మేరీ,”

గ్రెగ్ తల్లి అంది.

“గ్రెగ్! ఒక కుక్క! సరిగ్గా సమయానికి వచ్చింది.”

“మేము కోకో వెంట్రుకలలో ఒకటి తీసుకోవచ్చా మేరీ?”

“గ్రెగ్ దాన్ని చూడాలనుకుంటున్నాడు మైక్రోస్కోప్ ద్వారా.”



"అయితే సరే," అని మేరీ అత్తమ్మ అన్నారు.

ఆమె తన కోటు చేతిని చూసుకుంది.

"ఇవిగో కొన్ని," అని ఆమె అంది.


గ్రెగ్ ఆ వెంట్రుకలను తీసుకున్నాడు.

అతను వాటిని నీటితో ఉన్న స్లయిడ పై ఉంచాడు.

గ్రెగ్ ఆ స్లైడ్‌ను చూశాడు.

"చూడనీయ్," అంది అతని తల్లి.

"నా కుక్క వెంట్రుకలు చూడాలనుకుంటున్నాను,"
అని మేరీ అత్తమ్మ అంది.




"ఒక్కొక్కటిగా," అన్నాడు గ్రెగ్.

"ఒక్కొక్కటిగా."

మేరీ అత్తమ్మ చూసింది.

అతని తల్లి కూడా చూసింది.

"నమ్మడం కష్టం,"మేరీ అత్తమ్మ అంది.



“ఒక చిన్న వెంట్రుక
పొడవాటి స్తంభంలా కనిపిస్తుంది.”
గ్రెగ్ కోకో వైపు చూశాడు.
“నువ్వుకూడా చూడాలనుకోవడం లేదా?”
అతను అడిగాడు.



కానీ కోకో మాత్రం తన తోకను ఊపింది.

ఒక రోజు గ్రెగ్ తన తల్లితో ఇలా అన్నాడు,

“నా మైక్రోస్కోప్ ని ఉపాధాయుడు స్కూల్ కి తీస్కు రమ్మని అంటున్నాడు.”.

వాళ్ళ దగ్గర ఒకటి లేదా?

అతను తల్లి అడిగింది.

మా క్లాసులో లేదు," అన్నాడు గ్రెగ్.

“అయితే, దాన్ని చాలా జాగ్రత్తగా తీసుకువెళ్ళు.”

అతని తల్లి అంది.

గ్రెగ్ మైక్రోస్కోప్ని పాఠశాలకు తీసుకువెళ్లాడు.

అతను ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, అతను ఇలా అన్నాడు,

“అమ్మా, ఉపాధ్యాయుడు మాకు చూపించాడు,

ప్రతి జీవి ,కణాలతో ఎలా తయ్యారావుతోందో.”

"కణాలా?" అని గ్రెగ్ తల్లి అడిగింది.



"అవును," అన్నాడు గ్రెగ్.

“కణాలు తో ప్రతి జీవి నిర్మాణము జరిగింది.”

"సరే, నాకు చూపించు," అంది గ్రెగ్ తల్లి.

"ఒక ఉల్లిపాయ తీసుకుందాము," అన్నాడు గ్రెగ్.


అతను ఒక్క ఉల్లిపాయ ముక్క పలుచని పొరను ఒలిచాడు.

అతను ఒక స్లైడ్ తయారు చేసి దాన్ని చూశాడు.

"చూడు," అన్నాడు అతను.

“అక్కడ కణాలు ఉన్నాయి.”

గ్రెగ్ తల్లి చూసింది.



అవి గోడలోని ఇటుకల లాగా ఉన్నాయి

అంది ఆవిడ.



"నా కణాలను నీకు చూపిస్తాను," అన్నాడు గ్రెగ్.

“నీ శరీరాన్ని కోసుకోకు”,

అంది అతని తల్లి .


“నేను కోసుకోనులే ,ఇది చూడు.”

గ్రెగ్ ఒక టూత్‌పిక్ తీసుకున్నాడు.

అతను దాని చివరను రుద్దాడు

అతని నోటి లోపల.





ఆ తర్వాత అతను ఆ చివరను స్లయిడ్ పై
ఉన్న ఒక్క నీటి చుక్కలో రాసాడు.

అతను దానిపై ఒక గాజు మూత పెట్టాడు.

అప్పుడు అతను మైక్రోస్కోప్ ద్వారా చూశాడు.

“ఇవిగో, అమ్మా," అన్నాడు అతను.

ఇవి నా సొంత కణాలు.

అతని తల్లి చూసింది.

"ఎంత చక్కటి కణాలో” అంది ఆమె.





గ్రెగ్‌కు ఒక కొత్త ఆలోచన వచ్చింది.

"నా చేపల తొట్టిలో ఆకులను,చూద్దాము" అన్నాడు అతను.

బహుశా నేను అక్కడ కూడా కణాలను చూస్తానేమో.

గ్రెగ్ తన చేపల తొట్టి నుండి ఒక ఆకూ తీసుక్కున్నాక ఒక స్లైడ్ తయారుచేశాడు.



"ఆకుపచ్చ ఇటుకలు,“

“అమ్మా! చూడు ”అని తన తల్లి ని పిలిచాడు.

అప్పుడు అతను స్లైడ్‌ను కదిలించాడు, ఆకు అంచును చూడటానికి.

"ఇక్కడ కదులుతున్నాయి," అని అతను అరిచాడు.

సరిగ్గా అప్పుడే గ్రెగ్ తండ్రి ఇంటికి వచ్చాడు.

"రాత్రి భోజనానికి ఏమి వడ్డిస్తున్నావు?" అని అతను అడిగాడు.



గ్రెగ్ తల్లి వంటగదిలోకి వెళ్ళింది.

"భోజనం త్వరలో సిద్ధమవుతుంది," అని ఆమె చెప్పింది.

“గ్రేగ్గ్ మైక్రోస్కోప్ కింద

ఏముందో చూడండి”

"ఒకసారి చూడండి ," అన్నాడు గ్రెగ్.

“ఇది అత్యంత రద్దీగా ఉండే ప్రదేశం

మీరు ఎప్పుడైనా చూశారా?”

గ్రెగ్ తండ్రి చూశాడు.

"అవి జంతువులు, గ్రెగ్," అని అతను అన్నాడు.

“ప్రతి జంతువు

ఒక్క కణం.”



“నేను ఇప్పుడే కణాల గురించి
తెలుసుకున్నాను,”

అని గ్రెగ్ అన్నాడు.

“కానీ అలా ఒకే కణంతో తయారైన
పూర్తి జంతువు ఉండవచ్చని

నాకు తెలియదు.”

“వాటిలో వంద అలాంటివి ఉండాలి

ఆ ఒక్క ఆకు మీద."

గ్రెగ్ వేచి చూశాడు.

అతని తల్లి గదిలోకి వచ్చింది.

“నువ్వు ఇది చూశావా?”

గ్రెగ్ తండ్రి అడిగాడు.

“లేదు,నన్ను చూడనివ్వండి.”

ఆమె చూడటానికి కూర్చుంది.

గ్రెగ్ వేచి ఉన్నాడు.



అప్పుడు అతను తన తండ్రి వైపు చూశాడు.

"నాకు మైక్రోస్కోప్ కావాలని నీకు చెప్పాను కదా నాన్న"

"కానీ నేను పొరపడ్డాను."

"మన కుటుంబానికి మూడు మైక్రోస్కపులు అవసరమని నేను అనుకుంటున్నాను."